BBC LEARNING ENGLISH

# How do I…

## How do I order food and drink in a cafe?

**సౌమ్య**

హాయ్ ! 'How do I…' కార్యక్రమానికి స్వాగతం. నేను సౌమ్య. ఇదిగో నాతో పాటూ…

**Sian**
And I'm Sian. Hello, everybody.

**సౌమ్య**

ఇవాళ్టి కార్యక్రమంలో కెఫేకు వెళ్లి మనకు కావలసిన ఆహారపదార్థాలను ఇంగ్లిష్‌లో ఆర్డర్ చేసుకోవడమెలాగో తెలుసుకుందాం. ముందుగా, ఇక్కడ ఒక వ్యక్తి కెఫేలో ఆర్డర్ చేస్తున్నారు విందాం. మీకు పూర్తిగా అర్థం కాకపోయినా కంగారుపడకండి. నేను మీకు సహాయం చేస్తాను. ప్రస్తుతానికి ఆమె ఏం ఆర్డర్ చేస్తున్నారో జాగ్రత్తగా వినండి.

*What can I get you?*
*Can I have a green tea and a cheese sandwich please?*
*Take away or have here?*
*Take away please.*
*Anything else?*
*That's all thanks.*

**సౌమ్య**

విన్నారా? గ్రీన్ టీ ఆర్డర్ చేసారు. అంతేకాకుండా, ఒక చీజ్ శాండ్‌విచ్ కూడా ఆర్డర్ చేసారు. So, Sian , shall we look at the language we can use to order in a café?

**Sian**
Yes, let's do it!

**సౌమ్య**

So మీరు ఆర్డర్ చెయ్యడానికి వెళ్లినప్పుడు అక్కడ కౌంటర్‌లో ఉన్న వ్యక్తి మీకు ఏంకావాలి అని అడుగుతారు.


© British Broadcasting Corporation 2018

**Sian**
Yes, can you remember what they said? Let's listen again to find out.

*'What can I get you?'*

**Sian**
Yes, you'll probably hear 'what can I get you'? Or they may say 'who's next?'

**సౌమ్య**

అవును. 'Who's next? అంటే ఆర్డర్ చెయ్యడానికి వరుసలో తరువాత ఎవరున్నారు? అని అడగడమన్నమాట.

**Sian**
Now, it's time to order. You can say 'Can I have...' and then give your order.

Let's practise the pronunciation of that! Repeat after me: 'Can I have...'

**సౌమ్య**

మీరు ఆర్డర్ చేసే పదార్థం ఒక్కటే అయితే దానికిముందు 'a' అని చేర్చాలి. ఒకవేళ అది అచ్చుతో మొదలైతే 'an' అని చేర్చాలి.

**Sian**
That's right. Careful with pronunciation – so we say 'uh' and 'un'. So, 'Can I have a green tea?' 'Can I have an orange juice?' And remember to be polite, so what word do we need to add? That's right – It's please.

**సౌమ్య**

మనం అడిగే విధానం మర్యాదపూర్వకంగా ఉండాలి. Sian మళ్లీ చెప్తారు. జాగ్రత్తగా గమనించండి.

**Sian**
Repeat after me:
'Can I have a green tea please?'

**సౌమ్య**

తరువాత బహుసా మిమ్మల్ని ఈ ప్రశ్న అడుగుతారు. దీనర్థమేమిటో మీకు తెలుసా? వినండి.

*'Take away or have here?'*


© British Broadcasting Corporation 2018

దానర్థం ఏమిటంటే మీరు ఆర్డర్ చేసుకున్నవి ఇక్కడే కెఫేలో కూర్చుని తింటారా? లేదా ఇంటికి పట్టుకువెళతారా? అని.

**Sian**
Yes and you can just say 'have here please' if you want to stay. Or, 'take away please' if you want to take it out of the café. Don't forget 'please'.

**సౌమ్య**

చిట్టచివరిగా వెయిటర్ మిమ్మల్ని 'anything else?' అని అడుగుతారు.

**Sian**
That's right – this is short for 'do you want to buy anything else'?

**సౌమ్య**

అవును. 'అంతేనా? ఇంకా ఏమైనా కావాలా?' అని వెయిటర్ అడుగుతున్నారన్న మాట.

**Sian**
If you don't want anything, just say 'that's all thanks'. Let's practise. Repeat after me:

'That's all thanks.'

**సౌమ్య**

Thanks, Sian. కెఫేలో ఇంగ్లిష్‌లో ఎలా మాట్లాడాలో బాగా వచ్చేసింది. ఇప్పుడు కొంత సాధన చేద్దాం. ముందు వెయిటర్ ఏమడుగుతున్నారో విందాం.

*'Who's next?'*

**సౌమ్య**

తరువాత వరుసలో మీరున్నారు. మీకు ఒక బ్లాక్ కాఫీ కావాలి అని ఆర్డర్ చెయ్యండి. మీరు చెప్పాక Sian కూడా చెబుతారు. విని, మీరు చెప్పిన వాక్యంతో సరిపోల్చుకోండి.

**Sian**
Can I have a black coffee please?

**సౌమ్య**

Did you say the same?


© British Broadcasting Corporation 2018

తరువాత ప్రశ్న వినండి.

*'To have here or take away?'*

**సౌమ్య**

మీరు కాఫీని అక్కడే కెఫేలో కూర్చుని తాగాలనుకుంటున్నారు. అప్పుడు ఏం చెప్తారు?

**Sian**
To have here please.

**సౌమ్య**

మీరదే చెప్పారా? ఇప్పుడు ఇంక మీరేం ఆర్డర్ చెయ్యాలనుకోవట్లేదు. తరువాత ప్రశ్న విని జవాబు చెప్పండి.

*'Anything else?'*

**Sian**
That's all thanks.

**సౌమ్య**

Ok, so now you know how to order food and drink in a café. మీకిష్టమైన ఆహార పదార్థాలను ఎలా ఆర్డర్ చెయ్యాలో సరదాగా మీ స్నేహితులతో కలిసి ప్రాక్టీస్ చెయ్యండి.

**Sian**
Good idea! See you next week. Bye bye!

**సౌమ్య**

Bye!


© British Broadcasting Corporation 2018